

# నవభూమి నల్లగొండ

అనుబంధం

18 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## ప్రజాకాంక్షను విస్మరించిన కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు

# ఓట్లు అడిగే అర్హత లేదు

◆ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఈటల



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 17:-** ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలమయ్యాయని, ప్రస్తుతం ప్రధాని మోదీ తోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగసమస్య పరిష్కరించకుండా, యువతను దేశాభివృద్ధిలో బాగం చేయకుండా ముందుకు పోలేమని మోదీ భావించి ప్రభుత్వ స్కూల్స్ తో పాటు ప్రైవేట్ స్కూల్స్ కూడా ల్యాబ్స్ ఏర్పాటుకు నిధులు అందించడంతోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే కంపెనీలకు కేంద్రం రాయితీలు ఇస్తున్నారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన నాటి నుండి భారతదేశ ఖ్యాతి ప్రపంచ స్థాయికి ఎదిగిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం మోడీ చరిష్మాను గుర్తించి భారతదేశానికి సముచిత స్థానం ఇచ్చారన్నారు. ప్రస్తుతం దేశంలో ఎలాంటి స్కాములు అవినీతి అక్రమాలు లేకుండా దేశ ఆర్థిక స్థితినీ పెంచి సుపరిపాలన అందిస్తున్నారన్నారు.టీచర్లకు అన్నివేళలా అండగా ఉండడంతోపాటు 317 జీఓ కి వ్యతిరేకంగా పోరాటం చేసింది బిజెపి ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు. 317 జీఓ వల్ల టీచర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కెసిఆర్ పట్టించుకోలేదనీ అధికారంలోకి రాగానే మారుస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సప్పుడు చేయడం లేదన్నారు.పదవీవిరమణ డబ్బులు రావాలంటే 10 శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందనీ దాచుకున్న డబ్బులు ఇవ్వమంటే దిక్కులేదనీ ఐదు డిఏలు పెండింగ్, 371 బాధలు పోలేదు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవనీ విద్య నాశనమయ్యిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా కెసిఆర్ మూడేళ్లు కాలయాపన చేస్తే రేవంత్ ఇప్పుడు సంవత్సరన్నరగా పెండింగ్ పెట్టారన్నారు.డబ్బులు విడుదల చేయమంటే రేవంత్ సెటిల్మెంట్ కి రమ్మంటున్నారనీ ఇంతకంటే నీచం ఏమన్నా ఉందా అని ప్రశ్నించారు.నల్లగొండలో 13 కాలేజీలున్నాయనీ అందులో10 మూతపడగా మరికొన్ని కాలేజీలు నడపలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అందుకే మూకుమ్మడిగా బీజేపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారనీ తెలిపారు. బీజేపీ సర్కార్ వస్తేనే రాష్ట్రం అప్పులు తీరుతాయనీ,విద్య, వైద్యం బాగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. విజ్ఞులు, తెలిసిన వాళ్ళు, డ్రైవింగ్ ఫోర్స్ కాబట్టి ఓటు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే శాగంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్చార్జి పాపారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీతరెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, ఎడ్ల రమేష్, బంటుగిరి, హనుమంత రెడ్డి, కే అశోక్ రెడ్డి, సీతారాంరెడ్డి, చిలుకూరి శ్యామ్, భరత్ పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# కేసీఆర్ జన్మదిన వేడుకలు





## ఘనంగా తెలంగాణ జాతిపిత,తొలి ముఖ్యమంత్రి

# జన్మదిన వేడుకలు

◆ గరిడేపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగులోతు కృష్ణ నాయక్

**గరిడేపల్లి నవభూమి:** హరితవనాల సృష్టికర్త,ఆకుపచ్చని తెలంగాణ రూపకర్తబంగారు తెలంగాణ నిర్మాత,భావితరాల భరోసా ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి..ప్రజలతో నీరాజనాలు పొందిన తెలంగాణ జాతి పీత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గూగుల్ కృష్ణ నాయక్ అన్నారు.సోమవారం గరిడేపల్లి మండల కేంద్రం లో తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసిఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ గారు పాల్గొన్నారు..కెసిఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కేక్ కట్ చేసి ఫ్రూట్స్ పంపిణి చేశారు అదేవిధంగా క్యాలెండర్ డైరీ ఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా, ప్రజలకు అండగా మా గుండె నీ గుండెల్లో నిండిన ఇల్లు అని ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా, రైతులకు రారాజుగా, రైతు బాంధవుడుగా, ఆసరా పింఛన్లతో అలుపెరగని నేతగా, తెలంగాణ రాష్ట్రమంతా నీటితో నింపి ప్రజల గుండెల్లో పొంగి పొరులుతున నెలతల్లి గుండెలో అపరభగీరథుడిగా, భావి తెలంగాణ నిర్మాతగా, ఆడబిడ్డ కన్నీళ్లను తుడిచి కల్యాణ లక్ష్మీ తో కన్నతల్లితండ్రిగా,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని ఆయన అన్నారు.ప్రజలతో నీరాజనాలు పొందిన మా తెలంగాణ జాతి పీత మా నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మండల నాయకులు వీరంరెడ్డి శమిరెడ్డి, గుత్తికొండ వెంకటరెడ్డి, కీత రామారావు, మా శెట్టి శ్రీహరి, రామ్ సైదులు, మాజీ ప్రధాన కార్యదర్శి మైసూర్ అలీ మండల ఉపాధ్యక్షులు పెండ వెంకట రాములు మాజీ ఎంపీటీసీలు మేకల శోభన్ బాబు, కడియం స్వప్న , కడియం నళీని వెంకట్ రెడ్డి, కడప ఇసాక్ ,మాజీ సర్పంచ్ లు కర్ణాటక నాగిరెడ్డి, బొలిశెట్టి సుధీర్, గాలి రామకృష్ణ, భానోతు వెంకటేశ్వర్లు, నకిరేకంటి ప్రసాద్, పేరమళ్ళ మల్లేశ్వరి వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండెం వీరయ్య ,మాజీ పలు గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, ధరావత్ నారాయణ, ఎస్ కే రాజమౌళి విద్య కమిటీ చైర్మన్ కానుగు నగేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి బూడిగా లాదర్ కరుణాకర్ నాగ శేఖర్ బచ్చలకూరి శ్రీను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు మైనారిటీ నాయకులు %యా% సెల్ నాయకులు %దీజ% సెల్ నాయకులు %బాజ% సెల్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగినది.



## పర్వదినంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**గరిడేపల్లి నవభూమి:** మండల పరిధిలోని కీతవారిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మండవ నాగేశ్వరావు గౌడ్ రాష్ట్ర నాయకురాలు జుట్టుకొండ వెంకటమ్మ గారి ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత,ఉద్యమ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ వలసవాదుల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేసి పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను స్వర్ణ యుగంగా మలిసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు ఈ సందర్భంగా పేద ప్రజలకు పండ్లు పంపిణీ, మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా %దీ=ాఎం% నాయకులు పోలంపల్లి వేణు గౌడ్,అమరగాని బక్కయ్య సుంకరి మోహనరావు పోలంపల్లి సైదయ్య సలిగంటి శివ అమరగాని గురవయ్య కట్టెకోల సైదయ్య లొడంగి లింగయ్య మహిళా నాయకులు చింతకాయ లక్ష్మమ్మ నర్సింగు విజయలక్ష్మి సుజాత,కళావతి, యువ నాయకులు శ్రీకాంత్,వెంకన్న మధు,అశోక్,రాజు,మణిదీప్ యశ్వంత్ విజయ్ గౌతమ్

## తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడఫిబ్రవరి17(నవభూమి)**మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండలో టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను సోమవారం రైతులు,వృద్ధులు, ప్రజలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వరాష్ట్రం కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్ర తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. సబ్బండ వర్గాలు తెలంగాణ వైపు చూసే విధంగా దేశంలోని తెలంగాణ అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దక్కిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వృద్ధులకు పింఛను ,రైతులకు రైతుబంధు సకాలంలో అందజేశారని తెలిపారు. పార్టీలకతీతంగా వృద్ధులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. భవిష్యత్తులో తెలంగాణ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని వృద్ధులు,రైతులు,ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకన్న, బత్తుల మంగయ్య,వీరయ్య, రెడబోయిన పెద్ద వెంకన్న, బడిషా మట్టయ్య, మెడ భద్రయ్య,గుడుసాబ్, బూడే, అబ్దుల్, మల్లయ్య, కేశవులు తదితరులు రైతులు, వృద్ధులు ప్రజలు పాల్గొన్నారు.



### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు
- కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం టిఆర్ఎస్ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా ధరి కేక్ కట్ చేశారు అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణని అభివృద్ధి చేయంగా పాలించిన గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ , మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాటిసుధాకర్ రెడ్డి సీత వెంకటేష్, మండల నాయకులు రావుల శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మైపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాల నరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్ ,మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్, పగిళ్ల రాంరెడ్డి ,మన్నే పద్మా రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి , జిల్లా మహిళా నాయకులు కర్నాటి అంజమ్మ, మండల పట్టణ నాయకులు వంగూరు పెంటయ్య , తంతారపల్లి శ్రీనివాస్, రఘుమ రెడ్డి, సిర్పంగి వెంకటేష్, యువజన విభాగం మండల అధ్యక్షులు కలుకూరు శ్రీకాంత్, జిల్లా యువజన నాయకులు చింతకింది కిరణ్, సీత శ్రవణ్, నోములో ఉపేందర్ రెడ్డి, రేవల్లి శ్రీనివాస్, సిద్దుల ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

### ఘనంగా చిన్నగట్టు

# లింగమంతుల జాతర







**కోదాడ ఫిబ్రవరి 17(నవభూమి ప్రతినిధి)** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో లింగమంతుల చిన్నగట్టు జాతర గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి చెన్నపట్నం తీసి పాలపొంగళ్లు సమర్పించి, నైవేద్యంగా స్వీకరించారు. జాతర సందర్భంగా సోమవారం రాత్రి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించినట్లుగా ఆలయ నిర్వహకులు తెలిపారు.. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు, క్రికెట్ పోటీలు, ఎడ్ల పందాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. చిన్న గట్టు జాతరకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొంతమేర ట్రాఫిక్ జాం కావడంతో భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. అదేవిధంగా రెడ్లకుంట గ్రామంలోని లింగమంతుల స్వామి జాతరను గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంచుకంటి బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాగంటి ముత్తయ్య, ముంద్రా శివరామకృష్ణ, ముంద్రా రంగారావు, ఎర్రమల బెంజిమెన్, అల్సగాని శరబయ్య, మాజీ ఎంపిటిసి ఎర్రమల క్రాంతి కుమార్, నేలవెల్లి నారాయణరావు, మేకల ప్రతాప్, కోటేశ్వరరావు, గోపీనాథ్ పాల్గొన్నారు.

# భక్త జనసంద్రంగా మారిన పెద్దగట్టు

**సూర్యాపేట-నవభూమి:** శ్రీ లింగమంతులస్వామి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ%ొ%ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు.జాతరలో కీలకమైన దేవరపెట్టె కాగా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చిన్న గట్టు లింగమంతుల జాతర సందర్భంగా

## రాష్ట్ర స్థాయి మూడు పాల పండ్ల ఎడ్ల పందెలు ప్రారంభం

### ప్రారంభించిన పోరస్ జిఎమ్ అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి







**కోదాడ ఫిబ్రవరి 17(నవభూమి ప్రతినిధి)** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి మూడు పాల పండ్ల ఎడ్ల పందెలను పోరస్ జిఎమ్ అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, నాయకులు సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ, మందలపు అనంత రాములు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, ముంద్ర శివరామకృష్ణ, క్రాంతి కుమార్, నేలవెల్లి నారాయణ, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల ద్వారానే ఉన్నత భవిష్యత్తు

## మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల రాష్ట్ర ప్రధాన బి సైదులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి** మండలంలోని దేశ్ముఖి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు సంబంధించిన మలక్పేట్, కార్వాన్ బ్రాంచ్లలో సోమవారం నిర్వహించిన వార్షికోత్సవం, ఫేర్వెల్ డే ఫంక్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు పలు నాటికలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తో ఆయన మాట్లాడుతూ నూతన తెలంగాణ ప్రభుత్వంలో గురుకుల పాఠశాలలో సంబంధించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. గురుకులంతోపాటు రాష్ట్రంలోనే అన్ని రకములైన హాస్టల్లో నాణ్యమైన ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ ఉజ్వల భవిష్యత్తు కోసం పునాదిగా మార్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రిన్సిపల్ వెంకట్రావు, పోచంపల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ నాగభూషణ చారి, ఏటీపీ శ్వేత, డి.డబ్ల్యు. వి .లక్ష్మి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతంలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

## ఎంపి రఘువీర్ రెడ్డి






**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 17:-** మిర్యాలగూడ లోక్ సభ నియోజకవర్గంలో పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రైవేట్ సంస్థల్లోనీ ఉద్యోగుల కోసం అన్ని సౌకర్యాలతో ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి కోరారు. పార్లమెంట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మిర్యాలగూడ, హుజూర్ నగర్ పట్టణాల్లో లో ఇఎస్ఐ డిస్పెన్సరీలు మాత్రమే ఉన్నాయనీ. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఆసుపత్రులు లేవు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక సిమెంట్, రైస్ మిల్లులు, మందుల పరిశ్రమలు, చిన్న చితక పరిశ్రమలు అనేకం ఉన్నాయి. అందులో పని చేసే కార్మికులు 2.5లక్షల మంది కార్మికులు ఉన్నారని రఘువీర్ రెడ్డి అన్నారు. గతంలో అప్పటి పార్లమెంట్ సభ్యులు ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఆసుపత్రి మంజూరు చేయాలని కోరగా మంజూరు చేశారని, కార్యరూపం ధరించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతమున్న డిస్పెన్సరీలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఔట్ పేషంట్స్ మాత్రమే చూస్తున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు, ఇన్ పేషెంట్ల సౌకర్యం లేనందున ఆసుపత్రి ఏర్పాటు చేస్తే కార్మికులకు మేలు జరుగుతుందని ప్రజలు అంటున్నారు. నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తే హృద్రోగ, టిబి, క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక రోగాలకు వైద్య సేవలు అందుబాటులోకి రావడం జరుగుతుందని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు. వెంటనే ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కార్మికులు కూడ కోరుతున్నారు.

# గుడిబండ గ్రామానికి చెందిన 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కోదాడ ఫిబ్రవరి 17 (నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూమాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుడిబండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సలీమ్ తో సహా 40 కుటుంబాలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారి మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పులి తిరుపతి బాబు ,పులి చలమయ్య, సురరపు వంశీ, పులి కేసు బాబు, పెదమర్తి బాబు, కందుకూరి ఉపేందర్, నవ్వరపు రమేష్, మందుల నరసయ్య, నూకపంగు లాజర్, పులి శ్రీను, పులి వెంకటి, ఎలమర్తి వంశీ, పులి రోశయ్య, పులి ప్రవీణ్, పులి రవీందర్, కష్టాల దిలీప్, ఎలమర్తి శ్రీను, నూకపంగ్ మహేష్, గడ్డం ఉపేందర్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు నాగరాజు,ఇర్ల నవరత్నరెడ్డి పాల్గొన్నారు.







# పేదల కోసం పాటుపడిన తాంద్రకుమార్

## ఎంసిపిఐయు నేతల నివాళులు





**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 17:-** నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూ పోరాటాల నాయకుడు తాంద్ర కుమార్ మూడవ వర్ధంతి సభ మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ ఎంసీపిఐయు నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కాశి మాట్లాడుతూ ఎంసిపిఐయు జెండా నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో అమరజీవి తాంద్ర కుమార్ నాయకత్వంలో రక్తం చిందించి అనేక బస్తీలు పేదవాళ్లకు ఏర్పాటు చేయడం జరిగింది ఏ అధికారం లేకుండా ఎర్రజెండా చేత పట్టుకొని ప్రజలందరినీ సంఘటితం చేసి ఉద్యమాలు నిర్మించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ తాంద్రకుమార్ ఆయన అన్నారు ప్రజా ఉద్యమాలు నిర్మించడమే ఏకైక మార్గమని ఓంకార్ ఇచ్చిన పిలుపునందుకొని పేదవాళ్లందరికీ ఇండ్ల స్థలాలు పంచిపెట్టిన ఎంసీపీఐయు నాయకుడన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన భూమి సమస్యను పరిష్కరించడానికి బదులు పేదవారి భూములను ఇళ్ల స్థలాలను కార్పొరేట్ సంపన్న వర్గాలకు ఫార్మా కంపెనీల పేరుతో లక్షలాది ఎకరాల భూమిని పాలకులు దారా దత్తం చేస్తుందన్నారు భూమి కోసం ఇంటి స్థలం కోసం ఇండ్ల నిర్మాణం కోసం ప్రజలందరూ ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు భరత్ కిరణ్ జ్యోతి కార్తీక్ సందీప్ కమలమ్మ రవి మల్లేష్ పాల్గొన్నారు

# బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42రిజర్వేషన్లు కల్పించాలి

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డంకు బీసీ నేత లింగంగౌడ్ వినతి

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 17:-** బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడంతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించే విధంగా చట్టబద్ధత చేయాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వాల్సిందేనన్నారు. బీసీలందరు కులాలకు అతీతంగా ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేసినప్పుడే ప్రభుత్వాలు బయపడుతాయన్నారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు



## ఘనంగా కనకదుర్గమ్మ ఆలయ 25వ వారికోత్సవం

### పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్లు భార్గవ్, నాగలక్ష్మి



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 17:-** కనకదుర్గమ్మ అమ్మవారి 25వ వార్షికోత్సవం సందర్భంగా కనకదుర్గా అమ్మవారి ఆలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు, అమ్మవారి ఆలయం అధ్యక్షులు తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతుల అధ్యర్యంలో 108 కలశాలతో పంచామృతాలతో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు , భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



కమిటీ సభ్యులు కన్నెగుండ్ల రంగయ్య అల్లానీ రమేష్, గోళ్ల రాంశేఖర్,ఏచూరి నాగేశ్వర్ రావు,దుర్గాభవాని శంకర్,రెపాల లక్ష్మీకాంతం,వీడియాల నాగేశ్వర్ రావు, సుధాకార్, మట్టయ్య, గరినే రవి, రేపాల రమేష్ పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు

# ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 17:-** పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీ ఇంబర్స్ రెమెంట్ సాధించేవరకు సమరశీల పోరాటాలు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డి.మల్లేష్ కోరారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ మహాసభ స్థానిక యుటిఎఫ్ భవనంలో నిర్వహించారు. సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్లో రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి.ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు . దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి రూ.1,28,650 కోట్లు ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయికరణ భావజాలంను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామన్నారు. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20న నిర్వహించ నున్నామన్నారు. మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి నల్గొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కార్యాచరణ కోసం మహాసభలు వేదిక కానున్నాయన్నారు. భవిష్యత్ లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరినీ కదిలించి బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనునాయక్, కుర్రసైదానాయక్, మూడవత్ జగన్, నాయకులు సూర్య, క్రాంతి, న్యూమాన్, ప్రసన్న, సంపత్, వీరన్న, చంటి, నాగపుష్ప, బురాన్, అఖిల్, బన్నీ, చిన్న పాల్గొన్నారు.




### మిర్యాలగూడ బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా

# మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 17:-** మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయములో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు స్వయంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తినిపించి మాజీ సిఎం కేసీఆర్కి జన్మదిన సభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్ధిస్తున్నానన్నారు.తదుపరి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా మూడు మొక్కలను నాటారు.కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, జొన్నలగడ్డ రంగారెడ్డి, మక్ధూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, పాలుట్ల బాబయ్య, చౌగాని బిక్షం గౌడ్, రఘుమా రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు ,షహనాజ్ బేగం, భీమ్లా నాయక్, పెంద్యాల పద్మ, కోదాటి రమ, చిత్రము ఉమా, మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, జిడిఆర్ జానీ, నల్లగంతుల నాగభూషణం, చందు, ఐల వెంకన్న, పట్టాభి, పందిరి వేణు, పూనాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గ ప్రసాద్, బారెడ్డి అశోక్ రెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, పేరాల కృపాకర్ రావు, చిన్నం రమేష్ బాబు, ఎండి షోయబ్, అంజి, దయదా వెంకటేష్, వరకాల సురేష్, ఏడుకొండలు, జానకి రెడ్డి, గంగుల బిక్షం ,పరమేష్, నందకిషోర్, జన్నపాల కిరణ్, మన్నెం శ్రీనివాసరెడ్డి, రాందాస్, ధనావత్ వెంకటేశ్వర్లు, శ్రీను నాయక్, కొరియా తండా, మాలావత్ రవీందర్ నాయక్, నల్ల సామేలు, వేణుగోపాల్ ,ఎలుగుబెల్లి నాగరాజు ,నేరెళ్ల శివ, కొర్రపిడత లింగారాజు, నాగవెల్లి యాదగిరి, రాబర్ట్ ,అంజన్ రాజు, చలికంటి యాదగిరి, పాలారపు సత్యనారాయణ, కుర్ర శ్రీను నాయక్, బంటు నాగయ్య, లింగంపల్లి చిరంజీవి, రవి, ఎస్డి, శివ, గోవింద్ రెడ్డి, ఈశ్వర చారి, దినేష్, గౌతమ్, మాచర్ల అంజయ్య, అన్నపర్తి గంగాధర్, మిర్యాల మధుసూదన్ ,ఎర్ర శ్రీను, ధనమ్మ, హరిబాబు, వాజిద్, వింజం శ్రీధర్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, గంధం సైదులు, గంగుల బిక్షం, ఐలేని రామకృష్ణ, జక్కా నాగేశ్వరరావు, షేక్ ఫయాజ్ ఉన్నారు.







